## ఘనంగా సంవిధాన్ గౌరవ్ అభియాన్



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామపంచాయతీ ఆవరణలోని దళితవాడలో గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు గుమ్మడిదల మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు కావలి ఐలయ్య ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమాన్ని గురువారం నాడు రెండవ రోజుగా చేపట్టారు ఇందులో భాగంగా ఎస్సీ ఎస్టీ బీసీ వంటి వారి అనివర్గ వాళ్ల ఇంటి గడపగడపకు వెళ్లి వారికి భారత రాజ్యాంగం గురించి వివరించి,జవహర్లాల్ నెహ్రూ అయామ్ లో అంబేద్కర్ను రాజీనామా చేసిన సమాచారాన్ని మరియు అదే విధంగా బిజెపి ప్రభుత్వ హయాంలోనే దాదాసాహెబ్ కి భారతరత్న అవార్డు ప్రధానం చేయడం జరిగిందని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు మండల సీనియర్ నాయకులు ముత్యాలు గౌడ్, సంజీవ, తుజిల్ పురం రాజు, విజయ్, కృష్ణ ముదిరాజ్, శ్రీనివాస్ యాదవ్, అన్నారం తాళ్ల నరసింహ, సింగారి రాజన్న తదిరులు పాల్గొన్నారు.

## గుమ్మడిదల లో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి



**గుమ్మడిదల, వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రమైన గుమ్మడిదల లో యువజన వారోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొనసాగిద్దాం కొనసాగిద్దాం నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను కొనసాగిస్తాం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యువజన సంఘాల ప్రతినిధి మంద భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత సుభాష్ చంద్రబోస్ అడుగుజాడల్లో నడవాలని ఆయన ఆశయాలు నెరవేర్చే దిశగా యువజన సంఘాల సభ్యులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు సామాజిక సేవా కార్యక్రమాలపై నిరంతరం పనిచేయాలని కోరారు గ్రామీణ స్థాయి పేద బీద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అధికారులకు ప్రజలకు వారధిగా యువజన సంఘాల సభ్యులు ఉండి సామాజిక సేవా కార్యక్రమాలలో స్ఫూర్తిదాయకంగా నిలవాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, యువజన సంఘాల సభ్యులు చెన్నంశెట్టి ఉదయ్ కుమార్, వి ఎ ఎల్లయ్య, వర్తక సంగం అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ, ప్రవీణ్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, రవి కాంత్ రెడ్డి, సంజీవ రెడ్డి, దాసరి ఆంజనేయులు, టీవీ రాంరెడ్డి, కర్ణాకర్ గౌడ్, సూర్యనారాయణ, నల్తూరు యాదగిరి అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మేడ్చల్ మున్సిపాలిటీ 15వ వార్డు ప్రజా పాలన సభలో పాల్గొన్న కౌన్సిలర్ జంగా హరికృష్ణ యాదవ్



**వాస్తవ తెలంగాణ న్యూస్ మేడ్చల్:** మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ, కౌన్సిలర్ జంగా హరికృష్ణ యాదవ్, వార్డు అధ్యక్షులు తమ్మాళి రవి కుమార్, జీ న్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏల్లేష్ , గర్ధస్ నరేందర్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రాధాకృష్ణ రెడ్డి. వార్డు ఆఫీసర్ శ్రీనివాస్, డి విజయలక్ష్మీ తో పాటు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రభుత్వం రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు, మన ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామన్నారు.కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి,6 కిలోల సన్న బియ్యం, అదేవిధంగా భూమిలేని నిరుపేదలు అందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు,ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి రూ.12000/- ఇవ్వబోతున్నామని తెలియజేస్తూ మొదటి దశలో సొంత స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షలతో కట్టిస్తామన్నరు, ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన వార్డు,గ్రామసభలలో ఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి, ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి గుర్తిస్తామన్నారు.ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా జరుగుతాయి,ఈ జనవరి 26 కు కొంత మందికి మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలన్నీ అమలు చేయబోతున్నాం.ఎలక్షన్లో మాట ఇచ్చినట్టు.200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ అందిస్తున్నామని,మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నాం గ్యాస్ సిలిండర్లు 500 లకే ఇస్తున్నామన్నారు.15వ వార్డు పరిధిలో ప్రజల సమస్యలు పరిష్కరించడంలో నిరంతరం కృషిచేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## పటాన్చెరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పై కాంగ్రెస్ శ్రేణులు దాడి

**మహిపాల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చెయ్యాలంటూ ఎమ్మెల్యే జిఎంఆర్ డౌన్ డౌన్, నినాదాలు**



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు లో బగ్గుమన్న కాంగ్రెస్ శ్రేణులు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలస వచ్చిన పఠాన్ చేరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చెయ్యాలంటూ పఠాన్ చేరు ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టినా నిక్కరసైనా కాంగ్రెస్ శ్రేణులు మహిపాల్ రెడ్డి డౌన్ డౌన్,భూ కబ్జాకోరి మహిపాల్ రెడ్డి గో బ్యాక్, సేవ్ దా కాంగ్రెస్ పార్టీ అంటూ నినాదలు చేసినా కాంగ్రెస్ శ్రేణులు బిఆర్ఎస్ నాయకులతో అధికారిక కార్యక్రమాలు చేపడుతూ, అసలైన కాంగ్రెస్ వాదులను అణిచివేస్తూ, పఠాన్ చేరులో కాంగ్రెస్ పార్టీని భూ స్థాపితం చేస్తున్నాడంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు ప్రధాన రహదారిపై మహిపాల్ రెడ్డి దిష్టిబొమ్మను తగలపెట్టే క్రమంలో పోలిసులకు కాంగ్రెస్ శ్రేణులకు మధ్య వాగ్విధం చోటుచేసుకుందికాంగ్రెస్ కార్యకర్తలపై చేయి చేసుకున్న పోలీసులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ఉన్న గులాబీ కుర్చీలను పగలకొట్టి,కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటో పెట్టడానికి ప్రయత్నించిన కాంగ్రెస్ శ్రేణులు

## ప్రజాస్వామ్యంలో వ్యక్తిగత దాడులకు చోటు లేదు ఎమ్మెల్యే జిఎంఆర్

**రెండుసార్లు చీకొట్టిన బుద్ధి రాలేదా "కాటా"**
**పార్టీని బలోపేతం చేయాలి అన్నదే మా ప్రధాన ఆలోచన**
**కనీస పరిజ్ఞానం లేని వ్యక్తుల పని ఇది..**
**ఇకనైనా బుద్ధి మార్చుకో.. లేకుంటే ఇబ్బందులు తప్పవు..**
**చేతులకు గాజులు పెట్టుకొని కూర్చోలేదు..**
**ఘటనలు పునరావృతం అయితే ప్రతిఘటన తప్పదు..**
**ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై దాడి ఘటనపై ఎమ్మెల్యే జీఎంఆర్ ఫైర్..**



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ నేతల దాడిని తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ నేతల దాడి దుర్మార్గమైన ఆలోచన దాడి వెనుకనుండి నడిపించిన కాటా శ్రీనివాస్ గౌడ్ దుర్మార్గుడు. జీవితంలో కాటా శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్యే గా గెలవడు మూడుసార్లు ఓడిన కాటా శ్రీనివాస్ గౌడ్ కు కనీసం సిగ్గు లేదు.. రాలేదు ఒకసారి ప్రజలు సర్పంచ్ గా గెలిపిస్తే ట్రెజరిని పూర్తిగా మాయం చేసాడుపిచ్చి పిచ్చి ఆలోచనలను కాటా మానుకోవాలిపటాన్ చెరు నియోజకవర్గంలోని 3 మునిసిపాలిటీ లకు కాలపరిమితి పూర్తవుతున్న క్రమంలో అభివృద్ధి పనులకు వేగంగా శంకుస్థాపనలు చేసుకుంటున్న క్రమంలో సహకరించాల్సిన కాంగ్రెస్ నేతలు, వ్యతిరేకంగా కార్యక్రమాలు చేయటం మంచిది కాదు క్యాంప్ కార్యాలయం ఎమ్మెల్యే ఇళ్లు లాంటిది దానిపై దాడి చేయటం దారుణం కార్యకర్తలను ఎలా కాపాడుకోవాలో తనకు తెలుసుకొందరు చీప్ మెంటాలిటీతో పని చేస్తున్నారుక్యాంప్ కార్యాలయంపై దాడికి సంబంధించి జిల్లాఎస్పి,ఐజిలతో పాటు కాంగ్రెస్ అధిష్టానానికి ఫిర్యాదు చేయటం జరిగింది దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్

## ప్రజల భాగస్వామ్యం తోని లబ్ధిదారుల ఎంపిక నిర్మలారెడ్డి



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.....** ప్రభుత్వం అమలు చేసే నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రజల భాగస్వామ్యంతోనే లబ్ధిదారులకు ఎంపిక జరుగుతుందని టీజీ ఐఐసి చైర్పర్సన్ నిర్మల రెడ్డి అన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీలోని 36వ వార్డులో వార్డు సభ గురువారం నిర్వహించారు ఆమె మాట్లాడుతూ లబ్ధిదారుల జాబితాలో పేరు లేకుంటే కంగారు పడవద్దు అని తెలిపారు . మళ్లీ ఇంకొకసారి పథకాలకు సంబంధించిన అధికారులకు పెట్టుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ ప్రజా పాలన సభ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు పొందాలని కౌన్సిలర్ తెలిపారు. సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని ఆమె తెలిపారు ఇలాంటి అప్పుడు కాంగ్రెస్ పాలనలో అనేక పథకాలు 6 గ్యారంటీలు అమలయ్యాయని ఆమె తెలిపారు.

## చైర్ పర్సన్ సాతా విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన చివరి పాలకవర్గ సమావేశం...



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సాతా విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన మున్సిపల్ పాలకవర్గ చివరి సమావేశం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు రెండు కోట్ల అభివృద్ధి పనులు ఏకగ్రీవంగా ఆమోదించి మున్సిపల్ కొత్త భవన నిర్మాణం కోసం స్థలాన్ని నిధులను అందిస్తామని హామీ ఇచ్చారు బుల్కాపురం శంకర్పల్లి తదితర ప్రాంతాల్లో హిందూ స్మశాన వాటిక లు ఏర్పాటు చేసేందుకు సహకరిస్తాం బీసీ భవన్ కు స్థలం కేటాయిస్తే ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని నిధులు అందిస్తామని పాలకవర్గం పదవి కాలం ముగిసిన అనంతరం అధికారులు, నాయకులు సమన్వయంతో మున్సిపల్ అభివృద్ధి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్ల పనితీరు చాలా బాగుంది అని అన్నారు. చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో 92 కోట్ల నిధులతో మున్సిపల్ అభివృద్ధి చేశామని అన్నారు.

## సంగారెడ్డిలో ఆకట్టుకున్న డప్పు కళా ప్రదర్శన



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.....** సంగారెడ్డి జిల్లా సిపిఎం రాష్ట్ర మహాసభల్లో భాగంగా సంగారెడ్డి పట్టణం అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నిర్వహించిన డప్పు కళా ప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకుంది. కళాకారులు డబ్బులు వాయిస్తూ ఉత్సవంగా ముత్యాలు చేశారు 20 నుంచి 28వ తేదీ వరకు జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభ లను జయప్రదం చేయాలని ఇలాంటి కళాకారులు అందరూ వచ్చి సంగారెడ్డి చేరుకున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి నాగభూషణం తెలిపారు. సంగారెడ్డి లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కళాకారుల డప్పు సప్పులను చూసి ప్రజలందరూ ఆ ఒక్కరు సిపిఎం ఆధ్వర్యంలో జరగబోయే మహాసభలకు ఇలాంటి వాయిద్యాలు ఇలాంటి కళాకారులు రావడం విశేషమని వారు పేర్కొన్నారు. ముత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకొని ఇక జరగబోయే 25 తేదీ నుండి సిపిఎం రాష్ట్ర మహాసభల్లో భాగంగా అనేక కార్యక్రమాలు కళాకారుల డప్పుసప్పులు అన్ని ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

## సంగారెడ్డిలో యాంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.,...** సంగారెడ్డి లోని సెయింట్ ఆంథోనీ స్కూల్ స్టూడెంట్స్ అందర్నీ కలుపుకొని పీఎస్ఆర్ గార్డెన్ లో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డిఎస్పి పుష్పం కుమార్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్ అరణ్యస్ ప్రోగ్రాం నిర్వహించారు. నిషేధిత మాలికద్రవ్యాల వాడకంపై కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి, తదితర మాదకద్రవ్యాలు డ్రగ్స్ వంటి మత్తు పానీయాలు గాని విద్యార్థులు అలవాటు చేసుకోరాదని ఆయన వివరించారు. మత్తు పదార్థాలకు బానిసలైతే తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని వివరించారు. ఇందులో ముఖ్యమైన పాత్ర తల్లిదండ్రులకు కూడా ఉంటుందని ఆయన తెలిపారు తల్లిదండ్రులు ఇంటి వద్ద చెప్పేటటువంటి వీలుగా నడుచుకునే విధంగా పీరియడ్స్ అందరు కలిసి స్టూడెంట్ కు నేర్పే విధానం బాగుండాలని ఆయన తెలిపారు. ఫ్రెండ్షిప్ చేసిన పోటీ విద్యార్థులు ఎటువంటి వారు అనేది గమనించి వారితో స్నేహం చేయించుకోవాలి కానీ ఇలాంటి అలవాట్లకు చెడు మార్గాల వెంబడి పోకూడదని ఆయన తెలిపారు. ముఖ్యంగా తొమ్మిది నుంచి 10వ తరగతి విద్యార్థులు చాలా యాక్టివ్గా స్టూడెంట్ అనే పదానికి అర్థం వచ్చేలా చదువుకొని ముందంజలో ఉండాలని ఆయన తెలిపారు. ఇలాంటి మత్తు పదార్థాలు గాని డ్రగ్స్ నిషేధిత మత్తు పదార్థాలను వాటిని బహిర్గతం చేసి ఒకవేళ చూసిన కనిపించిన పోలీసు వారికి తెలపాలని ఆయన సూచించారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



**తూప్రాన్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు మనోహరాబాద్ మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. మండల కేంద్రం మనోహరాబాద్ లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో నేతాజీ జయంతి పురస్కరించుకొని అయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అదేవిదంగా కాళ్లకల్ లో శుభాష్ చంద్రబోస్ విగ్రహం కు పూల మాల వేసి నివాళులు అర్పించారు. తూప్రాన్ మున్సిపల్ లో శుభాష్ చంద్ర బోస్ విగ్రహం కు పలువురు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం అయన పోరాట స్ఫూర్తి ని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమం లో యువత, ఆయా పార్టీ ల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ జయంతి కీ నివాళులు

**బీజేపీ నాయకులు రాహుల్ రెడ్డి, పి.వెంకటేశ్వరరావు**



**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీ వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ కి నాగారం మున్సిపాలిటీ భాజపా యువ నాయకులు కౌకుట్ల రాహుల్ రెడ్డి, భాజపా నాయకులు పోతం శెట్టి వెంకటేశ్వర రావు,సూర్య శేఖర్ రెడ్డి, నివాళులు అర్పించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ త్యాగాలను స్మరించుకున్నారు. స్వతంత్ర ఉద్యమం లో సుభాష్ చంద్రబోస్ పాత్ర కీలకమని అన్నారు.ఈ కార్యక్రమం లో కేశవ్ రెడ్డి,కె.వెంకటేశ్వర రావు,ఉద్దమర్రి సోమయ్య,నరేందర్ రెడ్డి,వామన్ రావ్,సాయికిరణ్,అప్పి రెడ్డి ,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు..

## తారా కళాశాలలో సుభాష్ చంద్రబోస్ జయంతిపరాక్రమ దివస్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్బీ** సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు సామాజిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని పరాక్రమ దివస్ ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు కళాశాలలో సుభాష్ చంద్రబోస్ జన్మదిన సందర్భంగా పరాక్రమ దివస్న నిర్వహించడం జరిగిందని సుభాష్ చంద్రబోస్ యువతరానికి ఆదర్శమని ఆయన ఆశలను యువత అనుసరించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలిపినారు. స్వాతంత్ర పోరాటంలో తన ప్రత్యేక పంతాను ఎంపిక చేసుకుని భారతదేశం తరపున ఆజాద్ హింద్ ఫౌజ్ అనే ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా నిరంతర పోరాటం సలిపిన మహోన్నత వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని ఒక రకంగా భారత జాతీయ జెండాను విదేశాలలో ఎగరవేసిన మొదటి వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని తెలిపినారు స్వాతంత్ర పోరాటంలో అతివాద నాయకుడిగా భారత జాతీయ కాంగ్రెస్ కు ఎంపిక అయిన, దానికి రాజీనామా చేసి ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జర్మనీ జపాన్ దేశాల సహకారముతో పోరాటము సలిపిన వ్యక్తి అని తెలిపినారు. ఈ కార్యక్రమ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన వకృత్వ, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకి ప్రిన్సిపల్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయకుమార్ చరిత్ర శాఖ విభాగ అధిపతి డాక్టర్ వాణి ప్రభుత్వ పాలనాశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ మల్లిక దేవేందర్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

